భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగ

సాక్షి నెట్‌వర్క్, కామారెడ్డి: జిల్లావ్యాప్తంగా శనివారం హిందూ, ముస్లింలు మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పీర్ల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నెలవంక కనిపించగానే ఆశీర్‌ఖానాల్లో కొలువుదీరిన పీర్లను ఆయా గ్రామాల్లోని మొల్లాలు, ఫకీర్లు, దూదేకుల కులస్తులు ఒక్కోరోజు ఒక్కోపీరును వెండి ఆభరణాలు, మల్లెపూలు, రంగురంగుల దట్టీలతో అందంగా అలంకరించి ఊరేగించారు. మొహర్రం ముగింపు ఉత్సవాల సందర్భంగా అన్ని పీర్లను ఊరేగించగా ప్రజలు మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం పీర్లను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు.


బాన్సువాడలో పీర్లతో ఊరేగింపు నిర్వహిస్తున్న ప్రజలు


బోర్లం గ్రామంలో..


కోడిచెర గ్రామంలో..


పెద్దమల్లారెడ్డి గ్రామంలో..


జీవీపేట గ్రామంలో..


సోమార్‌పేట్‌లో..


రాజంపేట మండల కేంద్రంలో..


లింగంపేట మండల కేంద్రంలో..


బస్వాపూర్ గ్రామంలో..


నస్రుల్లాబాద్ మండలంలో..

క్లుప్తంగా

కాంగ్రెస్ హామీలను ప్రచారం చేయాలి



బాన్సువాడ రూరల్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను ప్రజలకు కార్యకర్తలు వివరించాలని టీపీసీసీ సభ్యుడు కాసుల బాలరాజు అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం బోర్లం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బట్టి శేఖర్‌ముదిరాజ్‌ను, అలాగే మండల కార్యదర్శిగా వడ్ల రాములును ఎన్నుకుని వారికి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ, రూ.500కే సిలిండర్, వృద్ధులు, వితంతువులకు ప్రతినెలా రూ.4000 ఫించన్, ధరణి పోర్టల్ రద్దు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగభృతి వంటి హామీలపై ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, నాయకులు ఖాలెక్, పర్వం రెడ్డి, సతీష్‌గౌడ్, టేకుల మొగులయ్య, మన్నె విఠల్, బస్వయ్య, సాయిలు పాల్గొన్నారు.

శిశుమందిర్ ఆచార్యులకు శిక్షణ



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాల ఆవరణలో శనివారం ఉమ్మడి జిల్లాలోని శ్రీ సరస్వతీ విద్యామందిర్ పాఠశాలల ఆచార్యులకు రెండు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్యులు డాక్టర్ రవితేజ, ఇందూర్ విభాగ్ కార్యదర్శి హరిస్మరణ్‌రెడ్డిలు హాజరై, మాట్లాడారు. విద్యార్థులలో సృజనాత్మకత ఎలా వెలికి తీయాలి, విద్యార్థులకు అర్థవంతంగా పాఠాలను ఏవిధంగా బోధించాలి అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు సత్యప్రసాద్, భాస్కర్ రావు, సిరిగాద శంకర్, ప్రధానాచార్యులు నాగభూషణం, అకాడమిక్ ప్రిన్సిపాల్ నగేష్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



దోమకొండ: మండలకేంద్రంలో శనివారం మండల గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రాఘవపల్లి ప్రసాద్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా భూమాగౌడ్, ఉపాధ్యక్షులుగా కర్రొల్ల మైసాగౌడ్, భురాని స్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా రంగోల్ రాజాగౌడ్, సహాయ కార్యదర్శిగా గుర్రం సాయాగౌడ్, కోశాధికారిగా కర్రోల్ల శ్యాంసుందర్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా పల్లె రామాస్వామిగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, పోశాగౌడ్, నారాగౌడ్, రాజాగౌడ్, నాగభూషణంగౌడ్, లింగాగౌడ్, రంజిత్‌గౌడ్, హరిగౌడ్, ముత్యంగౌడ్ తదితరులు ఎన్నికయ్యారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



బీబీపేట: బీబీపేట మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరుపై బీఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, శనివారం సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జూనియర్ కళాశాల మాట ఇచ్చింది బీఆర్‌ఎస్, కళాశాల తెచ్చింది బీఆర్‌ఎస్ ప్రభుత్వం అని అన్నారు. అనంతరం బాణాసంచాలు కాలుస్తూ మిఠాయిలు పంచుకున్నారు. నాయకులు ప్రేమ్‌కుమార్, ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ బాలమణి, మండలాధ్యక్షుడు వెంకట్‌గౌడ్, పరశురాం పాల్గొన్నారు.

కళాశాల మంజూరుపై అనుమానాలున్నాయి



బీబీపేట: మండలానికి జూనియర్ కళాశాల మంజూరు చేయడంపై పలు అనుమానాలున్నాయని జూనియర్ కళాశాల సాధన సమితి సభ్యులు అన్నారు. మండలకేంద్రంలో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోలో సంబంధిత ఉన్నతాధికారుల సంతకాలు లేవన్నారు. కళాశాల ప్రవేశాలకు ఒకటే రోజు మిగిలి ఉందని అడ్మిషన్లు ఎలా చేసుకుంటారని పేర్కొన్నారు. ఉద్యమాన్ని నీరుగార్చాలనే ఉద్దేశ్యంతో జీవో విడుదల చేశారని అన్నారు. ప్రభుత్వం అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఉపాధిహామీ ఉద్యోగులకు పేస్కేల్ ప్రకటించాలి

కామారెడ్డి రూరల్: రాష్ట్రంలోని ఉపాధిహామీ ఉద్యోగులకు పేస్కేలు ప్రకటించాలని కోరుతూ శనివారం ఉపాధిహామీ ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, టీఎన్‌జీవోల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్‌లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ నెల 31న జరిగే కేబినెట్ మీటింగ్‌లో ఉపాధిహామీ ఉద్యోగులకు తీపి కబురు అందించాలని కోరారు. 3874 కుటుంబాలు ఎంతో ఆశతో సీఎం కేసీఆర్ వైపు చూస్తున్నారన్నారు. గ్రామీణాభివృద్ధిశాఖలో కీలకంగా పనిచేస్తున్నా ఉపాధిహామీ ఉద్యోగులకు పేస్కేలు ప్రకటించి మా జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు. రాష్ట్ర జేఏసీ కో కన్వీనర్‌లు కృష్ణాగౌడ్, వెంకటేష్‌గౌడ్, రమేష్, జగదీష్ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు మమతరెడ్డి, సత్యప్రకాష్, హరీష్, చంద్రమౌళి, హసన్, సాంబాజీ, హరికృష్ణ, రమేష్, కోమురయ్య, సాయికృష్ణ, సునీల్ పాల్గొన్నారు.


మంత్రి గంగుల కమలాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధిహామీ ఉద్యోగులు

కాలువపై గండి పూడ్చివేత



బాన్సువాడ రూరల్: నిజాంసాగర్ ప్రధాన కాలువపై బోర్లం శివారులో 11వ నెంబర్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ తూము వద్ద గండి పడి ప్రమాదకరంగా మారింది. దీంతో ఉపకాలువ నుంచి సాగునీరు వృథాగా పోతున్నాయని, రైతులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు స్పందించారు. శనివారం నీటిపారుదలశాఖ అధికారులు జేసీబీ సహాయంతో రెండు గండ్లను పూడ్చివేయించారు.

సినారెకు ఘన నివాళి




సినారె చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న పున్న రాజేశ్వర్.. తెరవే సంఘ ప్రతినిధులు

కామారెడ్డి అర్బన్: జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, దివంగత డాక్టర్ సింగిరెడ్డి నారాయణ రెడ్డి(సినారె)కి శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్ ఘన నివాళులు అర్పించారు. సినారే జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయ సేవలను కొనియాడారు. తెలంగాణ జాతి గర్వించదగ్గ అణిముత్యమని అన్నారు. సంస్థ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

తెరవే ఆధ్వర్యంలో..

కర్షక్ బీఎడ్ కళాశాలలో శనివారం తెలంగాణ రచయితల వేదిక(తెరవే) ఆధ్వర్యంలో సినారె జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా తెరవే జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి, సాహితీ కార్యక్రమం నిర్వహించారు. తెరవే ప్రతినిధులు అల్లి మోహన్‌రాజ్, పీతాంబర్, వైద్య శేషారావు, నవీన్‌రెడ్డి, నాగభూషణం, రామచంద్రం పాల్గొన్నారు.

పొలాల్లో నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలి



పెద్దకొడప్‌గల్(జుక్కల్): అధిక వర్షాల వల్ల పొలాల్లో నిలిచి నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని ఏవో నదీమ్ తెలిపారు. మండలంలోని అంజని గ్రామ శివారులో పత్తి, సోయా పంటలను శనివారం ఆయన పరిశీలించి, రైతులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పంట చేనుల్లో లోతు కాలువలు తీసి, నీటిని బయటికి పంపి, భూమిలో అధిక తేమ లేకుండా చూసుకోవాలన్నారు. రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలపకుండా దీక్ష సరికాదు

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి ఎమ్మెల్యేకు ఎంపీటీసీ పరిధిలో ఉన్న సమస్యలను తెలపకుండా రిలే నిరాహార దీక్ష చేయడం సమంజసం కాదని అన్నాసాగర్ సర్పంచ్ నాగరాజు, తిమ్మారెడ్డి సర్పంచ్ అబ్దుల్ అలీ మహ్మద్ పేర్కొన్నారు. అన్నాసాగర్ ఎంపీటీసీ ఉమాదేవి చేస్తున్నది దొంగ దీక్ష అని ఆరోపించారు. ఎల్లారెడ్డిలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే అన్నాసాగర్ గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు గంగారెడ్డి, రాజు, రాము తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

'ఎంపీటీసీ దీక్ష'కు బీజేపీ మద్దతు



ఎల్లారెడ్డి: మండలంలోని అన్నాసాగర్ ఎంపీటీసీ పరిధిలో గల పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీటీసీ ఉమాదేవి గత మూడు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేపట్టారు. శనివారం ఈ దీక్షకు బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. ఎంపీటీసీ పేర్కొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని బీజేపీ నాయకులు కోరారు. నాయకులు బైండ్ల పోచయ్య, సతీష్ తదితరులున్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

బాన్సువాడ: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్ అన్నారు. బీర్కూర్‌లో నష్టపోయిన పంటలను శనివారం ఆయన పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20 వేల పరిహారం అందించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని, రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తామని అన్నారు. నాయకులు బోయిని శంకర్, ఖలేక్, హన్మండ్లు, యామ రాములు, సానేపు గంగారం, రాచప్ప, గంగారం, పీరయ్య, బాల్‌రాజ్, సత్యం, నార్ల రఘు, పర్వరెడ్డి, సాయిలు, సతీష్‌గౌడ్, విఠల్‌రెడ్డి ఉన్నారు.


పంటలను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బోర్లం అధ్యక్షుడిగా శేఖర్

మండలంలోని బోర్లం పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్ తెలిపారు. అధ్యక్షుడిగా బట్టి శేఖర్, మండల కార్యదర్శిగా రాములును ఎన్నుకున్నామని అన్నారు.

ఆదివాసి, బంజారాలపై అనుచిత వ్యాఖ్యలు సరికావు

కామారెడ్డి టౌన్: ఆదివాసి, బంజారాలకు మధ్య చిచ్చుపెట్టే విధంగా ఎంపీ సోయం బాపురావు అనుచిత వాఖ్యలు చేయడం సరికాదని, వెంటనే క్షమాపణ చెప్పాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోతిసింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బంజారాలు, ఆదివాసుల మధ్య చిచ్చు పెడితే ఊరుకోమని, ఖబర్దార్ అని అన్నారు. సమావేశంలో నాయకులు గణేష్ నాయక్, ప్రవీణ్ నాయక్, ఎంపీటీసీ శ్రీనివాస్, సర్పంచ్ లస్కర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




బాన్సువాడలో నిరసన తెలుపుతున్న జీపీ కార్మికులు.. బీబీపేట గ్రామంలో..

బాన్సువాడ/బీబీపేట/తాడ్వాయి/రాజంపేట/లింగంపేట: పంచాయతీల్లో పని చేస్తోన్న పారిశుధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాదిగ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుండె రమేష్ అన్నారు. జిల్లాలోని పలు మండలాల్లో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం కొనసాగింది. బాన్సువాడలో కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. అలాగే ఆయా మండలాల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు సమ్మె కొనసాగిస్తున్నారు. సంఘ నాయకులు మాట్లాడుతూ.. ఇన్ని రోజులుగా సమ్మె చేస్తునప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


తాడ్వాయి మండల కేంద్రంలో..


లింగంపేట మండల కేంద్రంలో..

టీజీఎల్‌ఏ జిల్లా కార్యవర్గం

కామారెడ్డి అర్బన్: తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్ల అసోసియేషన్(టిజీఎల్ఏ) కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని శనివారం ఎస్ఆర్‌కే డిగ్రీ కళాశాలలో ఎన్నుకున్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాద వెంకన్న అధ్యక్షతన ఎన్నికలు జరిగాయి. జిల్లా అధ్యక్షుడిగా నీలం నర్సింలు(మాచారెడ్డి), ఉపాధ్యక్షుడుగా జయంత్(మాచారెడ్డి), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఈ.రాజు(లింగంపేట), కోశాధికారిగా పి.మల్లేష్, కార్యవర్గసభ్యుడుగా సత్యం(జుక్కల్), గౌరవ సలహాదారులుగా యాదాగౌడ్, చంద్రశేఖర్‌లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు శ్రీపతి సురేష్‌బాబు, కాముని సుదర్శన్, ఉస్మాన్ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మికం..

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



మద్నూర్(జుక్కల్): మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయంలో సందడి నెలకొంది. ఆలయ అర్చకులు విజయ్, అరవింద్ మహారాజ్‌లు ఆలయంలో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామి వారికి పల్లకీ ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు.

విష్ణు సహస్ర నామ పారాయణం



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): పట్టణంలోని విఠలేశ్వరుడి ఆలయంలో శనివారం భక్తులు విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. పురుషోత్తమ మాసంలోని ఏకాదశిని పురస్కరించుకుని ఆలయంలో సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించినట్లు పురోహితులు ప్రణయ్ శర్మ తెలిపారు. కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండల కేంద్రంలో ఆదివారం ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కూని సాయాగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా వస్తున్నారని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

భిక్కనూరు: ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ విడుదల చేసే వ్యర్థాల నుంచి గ్రామాన్ని కాపాడాలంటూ వీడీసీ ఆధ్వర్యంలో కాచాపూర్ గ్రామంలో చేపట్టిన నిరసన దీక్షలు శనివారం 96వ రోజు కొనసాగాయి. గ్రామంలోని 18 కుల సంఘాల ప్రతినిధులు దీక్ష శిబిరం వద్ద కూర్చుని ఫ్యాక్టరీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

లింగంపేట ఎస్సైగా ప్రభాకర్

లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపేట ఎస్సైగా ప్రభాకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో లింగంపేట ఎస్సైగా పనిచేసిన శంకర్ సిద్దిపేటకు బదిలీపై వెళ్లారు. దీంతో ఆయన స్థానంలో సిరిసిల్ల జిల్లా నుంచి ప్రభాకర్ బదిలీపై లింగంపేటకు వచ్చారు.

టార్పాలిన్ కవర్ల అందజేత



రామారెడ్డి(ఎల్లారెడ్డి): పాల్వంచ మండలంలోని సింగరాయపల్లి గ్రామంలో శనివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పలువురికి టార్పాలిన్ షీట్లను అందజేశారు. క్లబ్ కార్యదర్శి పెనుబల్లి రాజ నరసింహారెడి, క్లబ్ సభ్యులు అంజన్న, వెంకటరమణ, కృష్ణమూర్తి, బాలకిషన్ పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

కామారెడ్డి టౌన్: కామారెడ్డి జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు శనివారం మొహర్రం పండుగను పురస్కరించుకుని ఆరోగ్యశ్రీ సిబ్బంది పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ సిబ్బంది ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

తాత్కాలిక రోడ్డుకు మరమ్మతులు



రాజంపేట: మండలంలోని కొండాపూర్-ఎల్లారెడ్డి మధ్య నిర్మిస్తున్న బ్రిడ్జి వద్ద తాత్కాలిక రోడ్డు వర్షాలకు కొట్టుకుపోయింది. దీంతో శనివారం సంబంధిత కాంట్రాక్టర్ సహాయంతో స్థానిక నాయకులు కృష్ణమూర్తి, బానోత్ రాజు, ర్యాకం లక్ష్మణ్, బీరయ్య తదితరులు తాత్కాలిక రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు.